తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాద్రాద్రి భువనగిరి
గురువారం
16 జనవరి 2025
పేజీలు : 08

## సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతికగా
# అంబరాన్ని తాకిన సంక్రాంతి సంబరాలు
### భోగి, మకర సంక్రాంతి, కనుమ పండుగలతో పల్లెల్లో ఆనందోత్సవాలు

**కల్లూరు జనవరి 15(జనంసాక్షి)**
కల్లూరు మండలంలోని ప్రజలు సంక్రాంతి పర్వదిన వేడుకలను మూడు రోజులపాటు ఆనందోత్సవాలతో జరుపుకున్నారు. తెలుగు ప్రజల అతి పెద్ద పండుగ సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన సంకురాత్రి సంబరాలు అంబరాన్ని తాగినాయి. సంక్రాంతి సందర్భంగా పల్లెలు రంగురంగుల రంగవల్లికలతో, కొత్త అల్లుళ్లతో, గుమగుమలాడే పిండి వంటలతో ,భోగిమంటలతో ,హరిదాసుల కీర్తనలతో, గంగిరెద్దుల విన్యాస నాథ స్వరాలతో, పతంగుల ఎగరవేతతో సందడి వాతావరణం నెలకొంది. ధనుర్మాసం ప్రారంభం నుంచి ముగింపు వరకు స్థానిక శ్రీ రుక్మిణి సత్యభామ సమేత సంతాన వేణుగోపాలస్వామి ఆలయంలో మహిళా భక్త బృందం, అశేష భక్తజనుల ఆధ్వర్యంలో ప్రతినిత్యం ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఆలయ అర్చకులు సౌమిత్రి రామాచార్యుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ధనుర్మాసం, సంకురాత్రి సంబరాల్లో భాగంగా భోగి పండుగను పురస్కరించుకొని 13వ తేదీన ఆలయ అర్చకులు సౌమిత్రి రామాచార్యులు, చక్రవర్తుల రామానుజాచార్యులు పలువురు బ్రాహ్మణోత్తముల ఆధ్వర్యంలో గోదాదేవి రంగనాథ స్వామి దేవతామూర్తుల కళ్యాణ మహోత్సవాన్ని సాంప్రదాయబద్ధంగా మేళ తాళాలతో అంగరంగ వైభవంగా నేత్రపర్వంగా











జరిపించారు .14వ తేదీ మకర సంక్రాంతి సందర్భంగా ఆలయంలో దేవతామూర్తులకు పుష్పాభిషేకం, అష్టోత్తర శతనామావళి, తదితర,విశేష పూజలు నిర్వహించారు. సంక్రాంతి సందర్భంగా ఆలయానికి భక్తులు భారీగా తరలివచ్చి దేవతామూర్తులను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదములు స్వీకరించారు. అనంతరం పలువురు బ్రాహ్మణోత్వములను శాలువాలతో ఘనంగా సత్కరించారు.

మిగతా 2లో..





# అక్షరమే ఆయుధంగా జనం సాక్షి దినపత్రిక
### నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న తహశీల్దార్ లాలు నాయక్ ఎస్సై గోపికృష్ణ

**పెన్ పహాడ్, జనవరి 15 (జనంసాక్షి)**
అక్షరమే ఆయుధంగా ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా జనం సాక్షి దినపత్రిక పనిచేస్తుందని తహసిల్దార్ ధరావత్ లాలునాయక్ ఎస్సై కస్తాల గోపికృష్ణ అన్నారు. బుధవారం మండల కేంద్రము లోని తహశీల్దార్, పోలీస్ స్టేషన్ , కార్యాలయాలలో జనం సాక్షి దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ 2025 ను మండల విలేఖరి మీసాల నాగయ్య అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో సమస్యలు అక్షర రూపంలో దాల్చి ప్రజా సమస్యలను వెలికి తీయడంతో పాటు అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార దిశగా కృషి చేస్తుందని అన్నారు. భారత రాజ్యాంగంలో 04 ఎస్టేట్ గా జర్నలిజం అని గుర్తు చేశారు. నిజాన్ని నిర్భయంగా వాస్తవ రూపం లో రాయగలిగే శక్తి జర్నలిజం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ మర్కాల రంజిత్ రెడ్డి, రెవెన్యూ సిబ్బంది యేసు, సైదులు, సలీం, పిచ్చమ్మ, తదితరులు పాల్గొన్నారు...



## వంట గ్యాస్ సిలిండర్ లీకేజీ ఫర్నిచర్ దగ్ధం

కొండమల్లేపల్లి, జనవరి 15 జనంసాక్షి :
సంక్రాంతి పండుగ రోజు మండల పరిధిలో అపశృతి చోటుచేసుకుంది.మండల కేంద్రంలోని గుర్రపు తండ గ్రామ పంచాయతీలో గల పన్ని తండాలో మంగళవారం ఇంట్లోని వంట గ్యాస్ లీకేజీ తో ఒక్కసారిగా ఇంట్లో మంటలు అంటుకున్నాయి.పన్ని తండాకు చెందిన రమావత్ రాజు ఇంట్లో గ్యాస్ లీకై మంటలు చెలరేగాయి.కుటుంబ సభ్యులంతా సాయంత్రం వేళ ఆరుబయట ఉండడంతో ప్రమాదం తప్పింది వంట గ్యాస్ లికేజీతో పెద్ద ఎత్తున మంటలు రావడంతో ఇంట్లో ఫర్నిచర్, బీర్వా, బట్టలు, లక్ష రూపాయల నగదు పూర్తిగా కాలిపోయాయని బాధితుడు రమావత్ రాజు తెలిపాడు. దేవరకొండ అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించగా ఫైర్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను పూర్తిగా ఆర్పివేశారు.



## ఘనంగా గోదా శ్రీనివాసుని కళ్యాణం

సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):
ధనుర్మాస ఉత్సవాల ముగింపు సందర్భంగా జిల్లా కేంద్రంలోని వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో గోదాదేవి శ్రీనివాస కళ్యాణం కన్నుల పండుగగా నిర్వహించారు. ఆభరణాలు, పుష్పమాలతో విశేషంగా అలంకరించి గోదాదేవి, శ్రీనివాస స్వామి వారికి వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా కళ్యాణంను ఆలయ ప్రధాన అర్చకులు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలచార్యులు నిర్వహించారు.ఈ వేడుకల్లో మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి కుటుంబ సభ్యులు, రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల వేణారెడ్డి దంపతులు, పలువురు ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## చిన్నపిల్లలకు పతంగుల పోటీలు

పి.ఏ.పల్లి,జనవరి 15 (జనంసాక్షి)
పి.ఏ.పల్లి మండలం అంగడిపేట గ్రామ పంచాయతీ నందు సంక్రాంతి పండుగ సందర్భంగా చిన్న పిల్లలకు పతంగుల పోటీలు నిర్వహించారు.పతంగుల పోటీలలో మొదటి బహుమతి చికెన్ సెంటర్ హైమావతి కుమారుడు గెలుపు పొందాడు.గెలుపు పొందిన చిన్న పిల్లలకు నిర్వాహకులు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నెర్మటి సతీష్ రెడ్డి,వంగాల వెంకట్ రెడ్డి,శేఖర్ రెడ్డి,అమరేందర్ రెడ్డి,కుశలయ్య,అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణక్రీడాకారులను ప్రభుత్వం ప్రోత్సాహించాలి
## డా. ఎరెడ్ల శ్రీనివాస్ రెడ్డి



మాడ్గులపల్లి జనవరి 15 (జనంసాక్షి): గ్రామీణప్రాంతాల్లో ప్రతిభకలిగిన క్రీడాకారులను ప్రభుత్వం ప్రోత్సాహించాలని అనుభవవైద్యుల సంఘం జిల్లా నాయకులు డా. ఎరెడ్ల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మాడ్గులపల్లి మండలం తోపుచర్ల గ్రామంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో సంక్రాంతి సందర్బంగా తోపుచర్ల యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ క్రీడా పోటీలను అయన ప్రారంభించారు. ఈసందర్భంగామాట్లాడుతూ గ్రామీణప్రాంతాలలో ప్రతిభ కలిగిన క్రీడాకారులను ప్రోత్సాహించిఅందుకుఅవసరమైన క్రీడామైదానంక్రీడాసామాగ్రి ని ఏర్పాటు చేయాలని అయన కోరారు. సంక్రాంతి సందర్భంగా గ్రామంలో యువకుల నడుమ స్నేహభావంతో పాటుశారీరకదేహదారుడాన్ని పెంపొందించే క్రీడలను నిర్వహిస్తూ యువతను ప్రోత్సాహిస్తున్న తోపుచర్ల యూత్ ను అయన అభినందించారు. వాలీబాల్ క్రీడల్లోగెలు పొందిన విజేతలకు ప్రథమబహుమతిడా.ఒంటెద్దు చిన్న వెంకట్ రెడ్డి జ్ఞాపకార్థం కుమారుడు ఒంటెద్దు సైదిరెడ్డి రూ. 10116,ద్వితీయబహుమతితోపుచర్ల గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ ఎరెడ్ల.పెద్దరామ చంద్రారెడ్డి జ్ఞాపకార్థం కుమారుడు డా. ఎరెడ్ల శ్రీని వాస్ రెడ్డి రూ. 5116, తృతీయ బహుమతి కసిరెడ్డి నర్సిరెడ్డి జ్ఞాపకార్థం కుమారుడు కసిరెడ్డి బిక్షం రెడ్డి రూ. 3116 అందించనున్నట్లు నగదుబహుమతి తో పాటు షీల్డ్ అందజేయనున్నట్లునిర్వాహకులు తెలిపారు.



## యువత సాంస్కృతి సంప్రదాయాలను అలవర్చు కోవాలి



నల్లగొండ టౌన్,జనవరి15,జనంసాక్షి యువత సాంస్కృతి సంప్రదాయాలను అలవర్చు కోవాలని వికాస తరంగిణి అధ్యక్షురాలు చొక్కారపు మాధవి అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా పట్టణంలో ముగ్గుల పోటీల కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ యువత పండుగ గొప్పతనాన్ని తెలుసుకుని వాటి విశిష్టతను అలవర్చుకోవాలని అన్నారు.ఇంటి ముందు వేసిన ముగ్గుల్లో పాతబస్తీకి చెందిన ఐశ్వర్య గోదా దేవి ముగ్గు వేసి తన ప్రతిభను చాటుకుంది.ఈ సందర్భంగా ముగ్గుల పోటీల్లో విజేతలకు వెన్నెల సారీస్ ఆధ్వర్యంలో చీరలను బహుకరించారు.ఈ కార్యక్రమంలో ప్రీతి,నాగలక్ష్మి, ముత్తమ్మ,నరహరి,శ్రీనివాస చారి తదితరులు పాల్గొన్నారు.

## పశుపక్షాదులకు ఇచ్చే గౌరవం కనుమ పండుగ



నల్లగొండ టౌన్,జనవరి15,జనం సాక్షి పంటలు పండించడంలో సహాయపడుతూ నిత్యం శ్రమించే పశువులకు సంవత్సరానికి ఒకరోజు విశ్రాంతినిస్తూ ఆరాధించే వేడుకె కనుమ పండుగని బిజెపి రాష్ట్ర నాయకులు బండారు ప్రసాద్ అన్నారు. వీటి కాలనీలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా మూడో రోజు అయిన కనుమ పండుగ సందర్భంగా గోమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టానికి తగిన ప్రతిఫలం కనుమ అని పాడిపంటలకు సమకూర్చిన పశుపక్షాదులకు ఇచ్చే గౌరవం కనుమ పండుగ అని మనలోని మంచితనాన్ని వెలిగించే రోజు,అందరం కలిసి కష్టాలను పంచుకునే పర్వదినమే కనుమ అని అన్నారు.రైతులు ఆరుగాలం పండించి పంట ఇంటికి వచ్చేందుకు పశువుల శ్రమ ఎంతో ఉంటుందని వాటి శ్రమ తో పాటు వాటి మన మూత్ర విసర్జనకు కూడా మానవాళికి రైతులకు ఎంతో ఉపయోగ ఉంటుందని గోవులను పూజించాలని సనాతన ధర్మం సూచిస్తుందని మానవాహిక గోపూజ కొనసాగుతుందని అందుకు మనము గోమాతను నిత్యం పూజించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అనూష రామాంజనేయులు, రమణమ్మ,ఎడుపాటి పద్మ, రాధిక,బండారు కళ ,బండారు వర్ష,బోనాల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



## ఎం ఆర్ పి ఎస్ పట్టణ అధ్యక్షుడిగా
## పొట్ట ప్రభు నియామకం

దేవరకొండ, జనవరి 15(జనం సాక్షి) దేవరకొండ ఎం ఆర్ పి ఎస్ పట్టణ అధ్యక్షుడిగా పొట్ట ప్రభు ఎన్నికయ్యారు.ఈనెల 19నా జరగబోయే విజయ గర్జన మహా ధర్నా కు మాదిగ,మాదిగ ఉపకులాలు వారు వేలాదిగా తరలి వచ్చి, ఈ దర్న ని విజయవంతం చేయాలనీ పట్టణ కమిటీ తీర్మానించింది. ఈ సందర్బంగా పట్టణ అధ్యక్షుడు పొట్ట ప్రభు మాట్లాడుతూ మనం పోరాటాల ద్వారానే ప్రతిదీ సాధించుకోవాలని, మనకు పోరాటాలు కొత్త కాదని అన్నారు. తనపై ఉన్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా మాదిగల అభివృద్ధికి సాయ శక్తులకు కృషి చేస్తారని అన్నారు.ఈ నెల 19న హైదరాబాదులో జరిగే మహా గర్జనకు లక్షలాది మంది మాదిగల తరలివచ్చి మహా గర్జనను విజయవంతం చేయాలని మాదిగ జాతికి పిలుపునిచ్చారు.తన ఎన్నికకు సహకరించిన జాతీయ నాయకులు కంభలపాలి వెంకటయ్య,రాష్ట్ర నాయకులు అరేకంటి యేసయ, జిల్లా కార్యవర్గ సభ్యులు, మరియు నియోజకవర్గం ఇంచార్జి పొథెం సహదేవుడు, నియోజకవర్గం కన్వీనర్ ఎర్ర గిరిలకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా రంగనాయక స్వామి కళ్యాణం



నల్లగొండ టౌన్,జనవరి12, జనంసాక్షి: పట్టణంలోని వెంకటేశ్వర కాలనీలో గల శ్రీదేవి భూదేవి సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాస సందర్భంగా నిర్వహించిన రంగనాయక స్వామి కళ్యాణ మహొత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్బంగా ప్రధాన అర్చకులు పవన్ శర్మ నిర్వహణలో వేదమంత్రా లతో భక్తి గీతాలతో ఈ కార్యక్రమానికి భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణం వీక్షించారు.అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ రావిరాల పూజిత వెంకటేశ్వర్లు,మేడం ప్రభా కర్, జనార్ధనచారి,రామకృష్ణ, పుల్లయ్య, శ్యాంసుందర్, కాలనీ వాసులుపట్టణంలోనిప్రజలు,మహిళలు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 6 నుంచి 10 వరకు బ్రహ్మోత్సవాలు

నల్లగొండ టౌన్, జనవరి12,జనం సాక్షి పట్టణంలోని హైదరాబాద్ రోడ్ లో గల వెంకటేశ్వర కాలనీలో ఉన్న శ్రీ దేవీ భూదేవీ సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఫిబ్రవరి 6 నుంచి 10 వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహించబడతాయని ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు తెలిపారు.ఈ సందర్బంగా గోపూజ, లక్ష్మి గణపతి అభిషేక అర్చనలు, శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి సహస్ర కలశాలతో అభిషేక అర్చనలు,శ్రీ లక్ష్మి కుంకుమార్చన,శ్రీ రాజా రాజెశ్వరి అర్చన, పంచముఖ ఆంజనేయ స్వామి వారికీ అభిషేకం, అర్చనలు,పంచాయతన చంద్రమౌళీశ్వరార్చన,సర్వస్వతి సమారాధన-గాయత్రీ అభిషేకములు,గరుడ వాహన సేవ,శ్రీదేవి భూదేవీ సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి దివ్య కల్యాణ మహొత్సవం పూర్ణాహుతి,అన్నసంతర్పణ నిర్వహించబడతాయని తెలిపారు.ఈ భ్రహోత్సవాలకు ముఖ్య అతిథిలుగా శ్రీ శ్రీ శ్రీ జగదురు పుష్పగిరి శంకర చార్య శ్రీ శైల అలంపూర్వాది పీఠాధిశా పరమ హంస పరివ్రాజకాచార్య పాల్గొంటారని వార్డు కౌన్సిలర్ పూజిత వెంకటేశ్వర్లు, మేడం ప్రభాకర్, జనార్ధన చారి,రామకృష్ణ,పుల్లయ్య,శ్యాంసుందర్, కాలనీ వాసులు పట్టణంలోని ప్రజలు,మహిళలు పాల్గొనాలని కోరారు.

## సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతికగా
## అంబరాన్ని తాకిన సంక్రాంతి సంబరాలు

సంక్రాంతి సంబరాలను పురస్కరించుకొని గ్రామీణ పల్లె ప్రాంతాల్లో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. 15వ తేదీ బుధవారం కనుమ పండుగను పురస్కరించుకొని పల్లెల్లో నివసించే ప్రజలు పశువులే తమ పెద్ద సంపదగా భావించి ఏడాది మొత్తం రైతులకు చేదోడు వాదోడు గా తోడుంటూ కష్టించేపశువులను గ్రామ శివారులోని చెరువుల వద్దకు తీసుకొని వెళ్లి శుభ్రంగా కడిగి వాటిని తమ స్వగృహాలకు తోలుకొని వచ్చారు. ఇదే తరుణంలో పశువుల కొమ్ములకు రంగులు వేసి పసుపు కుంకుమలతో అలంకరించి పూజలు నిర్వహించి హారతులు ఇచ్చారు. ఈసందర్భంగా పశువులకు మంచి ఆహారాన్ని అందించి సంతోషంగా గడిపారు. మూడు రోజులుగా గ్రామాల్లో సంకురాత్రి సంబరాలతో ప్రజలు ఆనంద ఉత్సవాలతో పరవశించిపోయారు .. కల్లూరు పట్టణంలోని సంతాన వేణుగోపాల స్వామి ఆలయంలో కనుమ పండుగ పండుగను పురస్కరించుకొని బుధవారం శ్రీ లక్ష్మీనరసింహ స్వామి మండల పూజా కార్యక్రమం ప్రారంభించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు సౌమ్యత్రి రామాచార్యులు, చక్రవర్తుల రామానుజాచార్యులు, కల్లూరు ఆలయం మేనేజర్ సూర్య ప్రకాశరావు, సౌమిత్రి రఘునాథచార్యులు,, మహిళా భక్త బృందం సభ్యులు నాటెంకాయల, కస్తూరి, వెన్నం సరిత, యన్నాకుల అరుంధతి. ముప్పిడిరజిని, పుచ్చలఉమాదేవి, కట్టాస్వరూపారాణి,పురప్రముఖులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య, భక్తులు, తదితరులుపాల్గొన్నారు.

## సెల్ ఫోన్ డ్రైవింగ్ ప్రమాదకరం
### -సూర్యాపేట ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం




సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి): రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యతని సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం అన్నారు.జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా జిల్లా కేంద్రంలోని ఖమ్మం క్రాస్ రోడ్ వద్ద సెల్ ఫోన్ డ్రైవింగ్ పై వాహనదారులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపటం ప్రమాదకరమని అన్నారు.వేగంగా వాహనాలను నడిపి ప్రమాదాలకు గురికావద్దన్నారు.రహదారి నిబంధనలు ఉల్లఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు లైసెన్సు రద్దు చేసి వాహనాలు సీజ్ చేస్తామని హెచ్చరించారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం వల్ల వాహనాలపై నియంత్రణ కోల్పోయి ప్రమాదాలకు గురవుతున్నారని అన్నారు.ఆకస్మాత్తుగా ఎదురుగా ఏదైనా వాహనం వస్తే వాహనంపై నియంత్రణ కొల్పోతామన్నారు.సెల్ ఫోన్ డ్రైవింగ్ తో వాహనదారులు ప్రాణాల పైకి తెచ్చుకుంటున్నారని అన్నారు. ప్రతి ఒక్కరు విధిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని కోరారు.



**పీ.ఏ.పల్లి మండలం అజ్మాపురం గ్రామంలో స్థానిక యువకులు క్రికెట్ టోర్నమెంట్ను ఏర్పాటు చేశారు.ఈ టోర్నమెంట్ కు ముఖ్యఅతిథిగా న్యాయవాది, దేవరకొండ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు సన్నాయిల ఉమామహేశ్వర్ పాల్గొని టోర్నమెంట్ను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో తూటుపల్లి నాగేష్, వస్కుల కృష్ణయ్య,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.**



## మంత్రి కోమటిరెడ్డి కి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన పిఆర్

మాడ్గులపల్లి జనవరి 15 ( జనం సాక్షి )

రాష్ట్రరోడ్లు,భవనాలు సినిమాఆటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ని మాడ్గులపల్లి మండలం తోపుచర్ల గ్రామపంచాయతీ కి చెందిన యువజన కాంగ్రెస్ నాయకుడు గడ్డం పురుషోత్తం రెడ్డి - పిఆర్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రికోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తోపాటుకుటుంబసభ్యులకుసంక్రాంతి పర్వదిన శుభాకాంక్షలుతెలియజేశారు. అనంతరం అయన మాట్లాడుతూ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నాయకత్వంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పాడి పంటలు సమృద్ధిగా ఉండి ప్రజా సమస్యలు పరిష్కృతమై జిల్లా సమగ్ర అభివృద్ధి సాధించాలని పిఆర్ అకాంక్షించారు. ఈ సందర్భంగా అయన మాడ్గులపల్లి మండల ప్రజలకు సంక్రాంతి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



## ఘనంగా సంక్రాంతి సంబరాలు

మేళ్లచెరువు( జనం సాక్షి )

స్థానిక మై హెూమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ శ్రీనగర్ కాలనీ నందు భోగి మరియు సంక్రాంతి తెలుగు సంస్కృతి సంప్రదాయాలకు అనుగుణంగా సంక్రాంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.

భోగి రోజు ఉదయం భోగి మంటల వేసి, డూడు బసవన్న గంగిరెద్దుతో కాలనీ అంతా సందడి చేసారు కాలనీ మహిళలు వేసిన రంగురంగుల ముగ్గులు అందర్నీ ఆకట్టుకున్నాయి. అలాగే సాయంత్రము శ్రీనగర్ కాలనీ నందు వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయం నందు గోదాదేవి కళ్యాణము కన్నుల పండుగ జరిగింది.

సంక్రాతి రోజు ఉదయం హరిదాసు కాలనీ అంతా సందడి చేశారు సాయంత్రం ఉయ్యాల, ఎడ్ల బండ్ల ఊరేగింపులో కాలనీ మహిళలు, ఉద్యోగులు, చిన్నరులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా యూనిట్ హెడ్ యన్.శ్రీనివాసరావు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ తెలుగు సంస్కృతిలో తెలుగు వారందరూ గొప్పగా జరుపుకునే పండుగ అని సూర్యుడు మకర రాశిలో సంక్రమించే పుణ్యకాలమే సంక్రాంతి అని అటువంటి సంక్రాంతి పండుగను అందరూ తెలుగు సంస్కృతి సంప్రదాయాలకు అనుగుణంగా పండుగ జరుపుకున్నందుకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో కాచవరపు బాబు రావు దంపతులు, పరిశ్రమ ఉద్యోగులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.



## ఘనంగా మరియ గిరి మహెూత్సవం

నల్లగొండ టౌన్,జనవరి15,జనం సాక్షి

పట్టణంలోని మరియగిరి కొండమీద మరియమాత ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన పూజా బలిని మహా ఘనత వహించిన నల్లగొండ పీఠాధిపతులు శ్రీ శ్రీ ఘనకరణం ధమన్ కుమార్త,దితరులు సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మరి తల్లిని సమస్త మానవాళికి తల్లిగా ఏసుప్రభువును మనకు అనుగ్రహించినారు ప్రతి ఒక్కరూ ఆ తల్లిని అడిగితే మనకు కావలసిన వరాలు కుమారుడైన యేసు ద్వారా అనుగ్రహిస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరు కూడా మన నల్లగొండలో వెలిసిన మరేమాతను అడిగి వేడుకోవాలని తెలియజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ బురి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పట్టణ ప్రజలందరికీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు మన కన్నతల్లిని ఏది అడిగినా ఎలా ఇస్తుందో అలాగే మరియగిరి మాత కూడా కోరిన కోరికలను తీరుస్తూ పట్టణ ప్రజలందరినీ కాపాడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి,మరియగిరి డైరెక్టర్ తుమ్మెజు సబ్ రెడ్డి,ఫాదర్స్ జగదీష్,అర్లా రెడ్డి,డాన్ బోస్కో ప్రిన్సిపల్ బాల శౌరి రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభల పోస్టర్ల ఆవిష్కరణ




నల్లగొండ టౌన్,జనవరి15,జనం సాక్షి

సిపిఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలు రాష్ట్ర సమగ్ర అభివృద్ధికై ప్రజా పోరాటాలకు పిలుపు అని సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. జనవరి 25-28,సంగారెడ్డి పట్టణంలో జరగనున్నసిపిఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభల పోస్టులను నల్లగొండ పట్టణంలోని దొడ్డి కొమరయ్య భవన్లో బుధవారం ఆ పార్టీ శ్రేణులు తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఉద్యమాల దిక్సూచి,పోరాటాల సారధి, కష్టజీవుల గొంతుక సిపిఐ (యం)తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలు. 25 నుండి 28 వరకు సంగారెడ్డి పట్టణంలో జరగనున్నాయని పేర్కొన్నారు. 25న ప్రజాప్రదర్శన బహిరంగ సభ సంగారెడ్డి లోని పీఎస్ఆర్ గ్రౌండ్స్ లో ఉంటుందని,పార్టీ కార్యకర్తలు అభిమానులు శ్రేయోభిలాషులు వేలాదిగా తరలి వచ్చి జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి,రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాషం,పాలడుగు నాగార్జున,వి వెంకటేశ్వర్లు జిల్లా కమిటీ సభ్యులు గంజి మురళి, పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య పాల్గొన్నారు.

## పార్వతమ్మ భౌతిక దేహనికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కంచర్ల

నల్లగొండ టౌన్,జనవరి15,జనం సాక్షి

సిపిఐ జిల్లా కార్యదర్శి నెలికంటి సత్యం మాత్రుమూర్తి నెల్లికంటి పార్వతమ్మ వారి స్వగ్రామం మునుగోడు మండలం ఏలగలగూడెం లోని వారి నివాసం లో బుధవారం మృతి చెందారు. ఇట్టి విషయాని తెలుసుకున్న మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి ఆమె మృతదేహాన్ని సందర్శించి భౌతిక దేహనికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించినవారిలో సిపిఐ నాయకులు మల్లేపల్లి ఆదిరెడ్డి,బిఆర్ఎస్ నాయకులు గుర్రం వెంకట్ రెడ్డి, నల్లగొండ పట్టణ పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్, మాజీ కౌన్సిలర్ రావుల శ్రీనివాస రెడ్డి, మెరుగు గోపి, కందుల లక్ష్మయ్య,ఉట్కూరు సందీప్ రెడ్డి,వివిధ పార్టీల నాయకులు తదితరులు ఉన్నారు.

## కారింగ్ సుశీలమ్మకు పలువురి సంతాపం



కనగల్లు. జనవరి 15 (జనం సాక్షి).

మండలంలోని బుడుమర్లపల్లి మాజీ సర్పంచ్ కారింగు జానయ్య గౌడ్ మాతృమూర్తి కారింగు సుశీలమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. ఆమె మృతి చెందిన వార్తను తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి సుశీలమ్మ మృతదేహంపై పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు అలాగే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మందటి రామచంద్రారెడ్డి. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి. కనగల్లు మాజీ జెడ్పిటిసి నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు అనుప రెడ్డి టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు యాదయ్య గౌడ్ కనగల్ జి ఎడవల్లి పిఎసిఎస్ చైర్మన్లు వంగాల సహదేవరెడ్డి దో టి శ్రీనివాస్ మాజీ సర్పంచులు కడారి కృష్ణయ్య మెరుగు శివయ్య నర్సింగ్ కృష్ణయ్య పగిళ్ల యాదయ్య సుంకిరెడ్డి రమణారెడ్డి చెనగోని రామచంద్రంనాయకులు చెదురుపల్లి సైదులు గౌడ్ పంతంగి సైదుల్ గౌడ్ బొడ్డుపల్లి శ్రీను కందుల మారయ్య కారింగు సైదులు పాలడుగు నాగార్జున ఎండి అక్రమ్ మామిడిల శివకుమార్ కందుల ప్రవీణ్ భువనగిరి దేవేందర్ రావుల శ్రీనివాస్ రెడ్డి తదితరులున్నారు

# కన్నుల పండుగగా ముగ్గుల పోటీలు





హుజూర్ నగర్, జనవరి 15 (జనంసాక్షి):

పట్టణంలోని సీతారాం నగర్ 25 వార్డ్ లో కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ కౌన్సిలర్ సులువ నాగలక్ష్మిచంద్రశేఖర్ లచే ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలో ముఖ్య అతిథులుగా హుజూర్ నగర్ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ కోతిసంపత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంత పెద్ద ఎత్తున దాదాపు 100 మందికి పైగా మహిళలు ముందుకు వచ్చి ముగ్గుల పోటీలో పాల్గొన్నందుకు వారికి అభినందనలు తెలియజేస్తూ, పల్లెల్లో కనపడే పండగ వాతావరణం ముగ్గులలో ప్రతిబింబించే విధంగా తీర్చిదిద్దారు. రక రకాల రంగులతో సీతారాం నగర్ నిండిపోయిందనీ, పోటీ లు నిర్వహించిన సులువ నాగలక్ష్మి చంద్రశేఖర్ లను కమిటీ సభ్యులనూ అభినందించి, ముగ్గుల పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. సంక్రాంతి ముగ్గుల పోటీల జడ్జ్ మెంట్ ఎస్వీ చారిటబుల్ ట్రస్ట్ చైర్పర్సన్ కోతి సంపత్ శరణీరెడ్డి, 18 వ వార్డు కౌన్సిలర్ కుంట ఉపేంద్ర సైదులు వ్యవహరించారు. అనంతరం ఆహ్వానితుల చేతులమీదుగా గెలిచిన వారికి బహుమతుల ప్రధానం చేశారు. బహుమతులు పొందిన వారిలో మొదటి బహుమతి - పల్లె శిల్ప (బీరువా), రెండవ బహుమతి - పండగ అనూష (డ్రెస్సింగ్ టేబుల్), మూడవ బహుమతి- నలమద కృష్ణవేణి (గ్రైండర్), నాలుగో బహుమతి శ్రీలత (గ్యాస్ స్టవ్), ఐదవ బహుమతి ఉషారాణి (మిక్సీ), ఆరో బహుమతి శీలం శిరీష (మిక్సీ), ఏడవ బహుమతి పి జ్యోతి (రైస్ కుక్కర్), స్పెషల్ ప్రైజు లు సిరం శెట్టి నాగమణి, నోముల స్వప్న, లింగనబోయిన సుధా లకు ప్రెషర్ కుక్కర్లు దక్కించుకున్నారు. పోటీలో పాల్గొన్న వందమందికి పైగా మహిళలకు కన్సోలేషన్ బహుమతులు అందరికీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బచ్చలకూరి బాబు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భాస్కర్ రామారావు, కాంగ్రెస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు జక్కుల మల్లయ్య, కౌన్సిలర్లు కారంగుల విజయ వెంకటేశ్వర్లు, కుంట ఉపేంద్ర సైదులు, జక్కుల వీరయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు నందిగామ శ్రీను, వల్లపు దాస్ కృష్ణ గౌడ్, సైదా మేస్త్రి అబ్దుల్ రజాక్ బాబా, ఆవుల నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు దగ్గుపాటి బాబురావు, రెడపంగు రాము, కస్తాల సైదులు, కస్తాల రవీందర్, పగిడి నాగేంద్రబాబు, ముగ్గుల పోటీ నిర్వాహక కమిటీ సభ్యులు దగ్గుబాటి రమేష్, పిల్లి శివ, పట్టేటి శ్రీకాంత్, గొట్టేముక్కల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# జమిందార్లకు ఎదురు నిలిచిన నేత సామ్యానాయక్

**నమ్మిన సిద్ధాంతాన్ని కట్టుపడిన నిస్వార్థజీవి**

**మాజీ సోసైటీ చైర్మన్‌కు నివాళ్లు అర్పించిన సీపీఐ(ఎం) నేతలు**





కారేపల్లి, జనవరి15(జనంసాక్షి) :

ఉసిరికాయలపల్లి ప్రాంతంలో జమిందార్లుకు ఎదురునిలిచిన నేత వాంకుడోత్ సామ్యానాయక్ అని సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు పీ.సోమయ్య, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. కారేపల్లి మండలం సామ్యాతండాకు సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు, మాణిక్యారం సోసైటీ మాజీ చైర్మన్ చెందిన వాంకుడోత్ సామ్యానాయక్ మృతి చెందారు. ఆయన మృతదేహాన్ని మంగళవారం సందర్శించిన సీపీఐ(ఎం) నేతలు పార్టీ పతాకాన్ని ఉంచి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కే.నరేంద్ర ఆధ్యక్షతన జరిగిన సంతాప సభలో పీ.సోమయ్య, నున్నా నాగేశ్వరరావు లు మాట్లాడుతూ తాను నమ్మిన సిద్ధాంతాన్ని కట్టుబడి ఎన్ని ప్రలోభాలు పెట్టినా తుది వరకు సీపీఐ(ఎం)లో కొనసాగిన ధన్యజీవి సామ్యానాయక్ అని కొనియాడారు. కేఎల్ నర్సింహరావు, ఏలూరి లక్ష్మినారాయణ శిష్యరికంలో ముక్కుసూటిగా ప్రజాసమస్యలపై పోరాడిని నేత అని అన్నారు. మాణిక్యారం సోసైటీ చైర్మన్‌గా 1995, 2000వ సంవత్సరాలలో రెండుసార్లు, 2000సంవత్సరంలో జిల్లా డైరక్టర్‌గా సీపీఐ(ఎం) తరుపున ఎన్నికై నీతి నిజాయితీతో రైతులకు రుణాలు అందించి సేవ చేశారన్నారు. జనం కోసం పని చేసిన నాయకుడు కాబట్టే ఆయన జీవించి ఉండగానే అయన ఉన్న ఊరు సామ్యాతండాగా మారిందన్నారు. వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం మాట్లడుతూ వృద్ధాప్యంలోను పార్టీ అభివృద్ధి, గెలుపుకు పనిచేశారని అసెంబ్లీ ఎన్నికలలో తన గెలుపు కు భార్యభర్తలు ఉత్సహంగా ప్రచారం చేశారని గుర్తుచేశారు. పేదల కోసం నిస్వార్ధంగా పని చేశారని, వారు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు.

ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి కృష్ణ, మెరుగు సత్యనారాయణ, కొండెబోయిన నాగేశ్వరరావు, మండల నాయకులు వజ్జా రామారావు, బానోత్ బన్సీలాల్, దాసరి మల్లయ్య, బాదావత్ శ్రీను, వాంకుడోత్ బాబా, సోసైట ఉపాధ్యక్షులు దారావత్ మంగీలాల్, మాజీ జడ్పీటీసీలు వాంకుడోత్ జగన్, బానోత్ దేవ్లానాయక్, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, సోసైటీ డైరక్టర్ బానోత్ హీరాలాల్, మాజీ డైరక్టర్లు వాంకుడోతు భద్యానాయక్, నాగండ్ల జానకిరామారావు, కాంగ్రెస్ నాయకులు వాంకుడోత్ గాంధీ, ఆలోత్ నందరాజ్, వీర్యానాయక్, మాస్ లైన్ జిల్లా నాయకులు గుగులోత్ తేజ్యానాయక్, దారావత్ సక్రు తదితరులు పాల్గొన్నారు.



## మహిళలు సమాజ పరిణామాలను గమనించాలి

**ఐద్వా ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు**

కారేపల్లి, జనవరి15(జనంసాక్షి) : మహిళలు సమాజంలో జరుగుతున్న పరిణమాలను గమనిస్తుండాలని ఐద్వా జిల్లా నాయకురాలు కొండబోయిన ఉమావతి అన్నారు. బుధవారం ఐద్వా, వ్యవసాయకార్మిక సంఘం ఆధ్వర్యంలో కారేపల్లి మండలం వడ్డెరగుంపు, కోయగుంపు గ్రామాల్లో ముగ్గుల పోటీలను నిర్వహించారు. చల్లా పద్మశ్రీ జ్ఞాపకార్థం నిర్వహించిన ఈ పోటీలను చల్లా పద్మశ్రీ చిత్రపటానికి పూలమాలలు వేసిన నివాళ్లు అర్పించిన ఆనంతరం ఐద్వా జిల్లా నాయకురావు కొండబోయిన ఉమావతి ప్రారంభించారు. ఈసందర్భంగా ఉమావతి మాట్లాడుతూ కళలతో మానసికోల్లాసాన్ని పొందవచ్చన్నారు. మహిళలు ఇంటిపనులు, కూలీ పనులతో కాస్త మానసికంగా ఆనందంకల్గటానికి ఇలాంటి పోటీలు ఎంతో అవసరమన్నారు. . అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో ఐద్వా మండల నాయకురాళ్లు చల్లా మల్లమ్మ,మేకల స్వరూపరాణి, కరపటి అరుణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు, సిఐటియు మండల కన్వీనర్ కే నరేంద్ర, రైతు సంఘం నాయకులు కడపటి సీతారాములు, గిరిజన సంఘం నాయకులు పాయం ఎర్రయ్య, కరపటి లక్ష్మయ్య, చల్లా కఅష్ణ, ఉప్పతల భద్రయ్య, తమ్మిశెట్టి రాములు, యాలాద్రి, పద్మశ్రీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే రాములునాయక్ పరామర్శ

కారేపల్లి, జనవరి15(జనంసాక్షి) :

వైరా మాజీ ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ మంగళవారం కారేపల్లి మండలంలో బాధిత కుటుంబాలకు పరామర్శ, మృతులకు నివాళ్లు అర్పించారు. సామ్యాతండాలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు మాణిక్యారాం మాజీ సొసైటీ చైర్మన్ వాంకుడొత్ సామ్యనాయక్ మఅతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు లావుడియా ఈర్యానాయక్ తండ్రి లావుడియా రంజిత్ కుమార్, టీడీపీ మాజీ ఎంపీటీసీ గుగులోత్ రాములు కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు.కొత్తూరుతండాలో అజ్మీర చంద్రావతి, చిన్నమడంపల్లి లో మాజీ ఎంపీటీసీ బానోత్ రమేష్ తండ్రి బానోత్ మాన్‌సింగ్ మృతిచెందగా వారి మృతదేహాలకు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. మాజీ ఎమ్మెల్యే వెంట వైరా మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, మాజీ జడ్పీటీసీ బానోత్ దేవ్లానాయక్, సొసైటీ వైస్ చైర్మన్ ధారవత్ మంగిలాల్, సొసైటీ డైరెక్టర్ అడ్డగోడ ఐలయ్య, డీసీసీబీ మాజీ డైరక్టర్ దారావత్ భద్దులాల్, మాజీ ఎంపీటీసీ లు భూక్య సోని జమ్లా, గడ్డం వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ లు గుగులోత్ పద్మ మంగ్యా, దారావత్ భద్రునాయక్, భూక్య రంగారావు, ఆదినారాయణ, దారావత్ రాజు, బీఆర్ఎస్ నాయకులు బత్తుల శ్రీనివాసరావు, అజ్మీర వీరన్న, జూపల్లి రాము, కాంగ్రెస్ నాయకులు బానోత్ రూప్లానాయక్, వాంకుడోత్ గాంధీ, వాంకుడొత్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.




## బీద కుటుంబాలకు ఆసరాగా దేవరకొండ రిటైర్డ్ ఉద్యోగులు

**పుట్టినరోజు సందర్భంగా నిత్యావసరం సరుకులు అందజేత..**

దేవరకొండ,జనవరి 15(జనం సాక్షి)

దేవరకొండ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిత్యం సేవా కార్యక్రమాలు జరుగుతూనే ఉన్నాయి. సోమవారం పెన్షనర్స్ సంఘం సీనియర్ సభ్యులు భవానిశంకర్ విశ్రాంత ప్రధానోపాధ్యాయులు తన 89వ పుట్టినరోజు సందర్భంగా సేవాసదనం నందు ఓ నీరుపేద ఒంటరి మహిళకు 25కిలోల బియ్యం, నిత్యావసరం సరుకులు అందజేసారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు, కార్యదర్శి తాడిశెట్టి నరసింహ, అంకం చంద్రమౌళి మాట్లాడుతూ సంఘం సభ్యులు సామాజిక సేవలో పాలుగోనడం సంతోషకరమని అన్నారు. కోశాధికారి పంగునూరు లింగయ్య దాతకు కృతజ్ఞతలు తెలిపినారు. ఉపాధ్యక్షులు ఆకులపల్లి ఐజాక్ దాతకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసారు . నిత్యావసరం సరుకులు పొందిన ఒంటరి మహిళా వెంకటమ్మ అందరికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సహా అధ్యక్షులు గంగిడి దామోదర్ రెడ్డి,ఆడిటర్ వనం బుచ్చయ్య, ముషిని వీరయ్య, సత్యనారాయణ పాలుగొని దాతకు శుభాకాంక్షలు తెలిపారు.

## టేకులగూడెంలో గ్రామీణ క్రీడలు

**మానవత్వాన్ని మంటకల్పుతున్న సాహిత్యం- మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య**



కారేపల్లి, జనవరి15(జనంసాక్షి) : కారెపేల్లి మండలం టేకులగూడెంలో సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా యువతి యువకులకు గ్రామీణ క్రీడలను నిర్వహించారు. ముగ్గులు, చెంచాలో నిమ్మకాయ, ఉట్టి కొట్టుడు పోటీలను నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులను అందజేసారు. ఈసందర్భంగానిర్వహించిన సభలో మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య మాట్లాడుతూ సీరియల్స్ సాహిత్యం సమాజంలో మానవత్వ మంటకల్పుతుందని విమర్శించారు. ఈర్ష ద్వేషాలు, పగలు, కక్షలు, కార్పన్యాలు పెంచుతున్నయన్నారు. ఇలాంటి సాహిత్యాన్ని నిషేదించాలని డిమాండ్ చేసారు. క్రీడలతో యువతి యువకుల్లో ఐక్యత, స్నేహం,సుహఅద్భావ వాతావరణం, మానసిక ఉల్లాసం, ఆత్మీయత పెరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో పీవోడబ్ల్యు రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ శిరోమణి, మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి టి.ఝాన్సీ, పివైఎల్ జిల్లా కార్యదర్శి ఎన్వీ రాకేష్, పీవోడబ్ల్యూ జిల్లా కార్యదర్శి ఆవుల మంగతాయి, పీడీఎస్‌యూ రాష్ట్ర నాయకులు కాంపాటి పఅధ్వి, గుమ్మడి పవిత్ర, టిపిటిఎఫ్ నాయకులు గుమ్మడి పాపారావు, గుమ్మడి సమ్మయ్య, మాస్ లైన్ మండల నాయకులు బిక్క సాని భాస్కర్, రంగ్యా, వెంకన్న, సూర్నపాక అనసూయ, సరోజిని, ధరావత్ సక్రు, రామారావు, కనకరాజు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సును ఢీకొట్టిన లారీనలుగురికి గాయాలు



కారేపల్లి, జనవరి15(జనంసాక్షి) :

ఆర్టీసీ బస్‌ను లారీ ఢీకొన్న ప్రమాదంలో నల్గురికి గాయాలైన ఘటన కారేపల్లి మండలం కారేపల్లి క్రాస్‌రోడ్‌లో బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు తెల్పిన వివరాలు ఇలా ఉన్నాయి. ఇల్లందు నుంచి ఆర్టీసీ బస్ ఖమ్మం వెళ్తుంది. కారేపల్లి క్రాస్ రోడ్ సమీపంలో ఎదురుగా లారీ వస్తుంది. ఈక్రమంలో రోడ్డుపై నడిచి వెళ్తున్న వృద్దురాలు బట్టు బాజు ను తప్పించబోయిన లారీ డ్రైవర్ ఎదురుగా వస్తున్నఆర్టీసీ బస్‌ను ఢీకొట్టారు. ఈప్రమాదంలో బలెపల్లి కి చెందిన కఅష్ణకుమారి తలకు తీవ్ర గాయాలు కాగా బస్‌లోని మరో ఇద్దరికి రోడ్డుపై నడిచి వెళ్తున్న బట్టు బాజు క్రిందపడటంతో అమెకు గాయాలైనాయి. వీరిని 108 ద్వారా ఆసుపత్రికి తరలించారు. కారేపల్లి ఎస్ ఐ రాజారామ్ సంఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు. 64 మందితో వస్తున్న ఆర్టీసీ బస్‌ను డ్రైవర్ సమస్ఫూర్తితో పూర్తిగా రోడ్డు దింపటంతో పెద్దప్రమాదం తప్పింది. సంఘటన స్థలాన్ని కారేపల్లి ఎస్సై ఎన్.రాజారాం చేరుకోని విచారించారు.

# క్వార్టర్ ఫైనల్‌కు యూసఫ్ కప్ క్రికెట్ టోర్నీ..

బూర్గంపహాడ్ జనవరి 15 (జనంసాక్షి) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్లో జరుగుతున్న యూసఫ్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ క్వార్టర్ కు చేరుకుంది. క్రీడాకారులు ఎంతో ఉత్సాహంగా ఉల్లాసంగా క్రికెట్ టోర్నమెంట్లో పాల్గొని తమ సత్తా చాటుతున్నారు. గురువారం నాలుగు క్వార్టర్ ఫైనల్ మ్యాచ్లు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. బుధవారం మొదటి ప్రీ క్వార్టర్ ఫైనల్లో టాస్ గెలిచి బ్యాటింగ్ చేసిన ఫరీద్ లెవన్ కొత్తగూడెం జట్టు 10 ఓవర్లకు ఏడు వికెట్ల నష్టానికి 112 పరుగులు చేసింది. ఆ తర్వాత బ్యాటింగ్ కు దిగిన ఆర్కే లెవన్ మణుగూరు జట్టు 10 ఓవర్లలో 80 పరుగులు చేసి ఓటమి పాలైంది. 18 పరుగులు చేసి బౌలింగ్ లో 2 వికెట్లు తీసిన ఫరీద్ లెవన్ కొత్తగూడెం జట్టు క్రీడా కారుడు వంశీ మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ గెలుచుకున్నాడు. రెండవ ప్రీ క్వార్టర్ ఫైనల్ లో మొదట బ్యాటింగ్ చేసిన హరి డ్రైహాట్ కోర్ ఫ్యాన్స్ పాల్వంచ జట్టు 102 ఓవర్లకు 7 వికెట్ల నష్టానికి 61 పరుగులు చేసింది. ఆ తర్వాత న్యూస్టార్ అశ్వారావుపేట జట్టు 6.3 ఓవర్లలో 63 పరుగులు చేసి విజయం సాధించింది. బౌలింగ్ లో 2 కీలక వికెట్లు తీసిన అశ్వారావుపేట ప్లేయర్ సుబ్బు మ్యాచ్ అవార్డు గెలుచుకున్నారు. మూడవ ప్రీ క్వార్టర్ ఫైనల్లో టాస్ ఓడి మొదట బ్యాటింగ్ కు దిగిన పందు స్ట్రైకర్స్ కొత్తగూడెం జట్టు ఐదు వికెట్లు నష్టపోయి 91 పరుగులు చేసింది. సెకండ్ బ్యాటింగ్ కు దిగిన బ్లూ క్యాప్స్ భద్రాచలం జట్టు 8 వికెట్లు కోల్పోయి 72 పరుగులు చేసి ఓటమి చెందింది. బ్యాటింగ్లో పది పరుగులు చేసి నాటౌట్ గా ఆఫ్ ద మ్యాచ్ సాధించారు. నాల్గవ ప్రీక్వార్టర్ ఫైనల్లో నిలిచి బౌలింగ్ లో మూడు వికెట్లు తీసి పందు స్ట్రైకర్స్




ప్లేయర్ నగర్ మ్యాన్ లెవన్ పాల్వంచ జట్టు 10 ఓవర్లకు ఏడు వికెట్లు నష్టపోయి 76 పరుగులు చేసింది. ఆ తర్వాత బ్యాటింగ్ చేసిన జగన్నాధపురం జట్టు 9.5 ఓవర్లలో 48 పరుగులకే ఆలౌట్ అయింది. రెండు ఓవర్లు వేసి మూడు వికెట్లు తీసిన అంతర్జామీ మ్యాన్ ఆఫ్ ద మ్యార్ సాధించారు. క్రీడల అనంతరం ప్లేయర్ కు నిర్వాహకులు షీల్డ్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, క్రీడా కారులు పాల్గొన్నారు.



## విజేతలకు బహుమతులు అందజేత

బూర్గంపహాడ్ జనవరి 15 (జనంసాక్షి)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం మోరంపల్లి బంజర్ క్రికెట్ టోర్నమెంట్ ను గత రెండు రోజులుగా నిర్వహించగా మంగళవారం రాత్రి టోర్నమెంట్ ముగియడంతో సీజన్-3 జట్టు విజేతీలకు నేస్తం ట్రస్టు నిర్వాహకులు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్టు చైర్మన్ బత్తుల రామ కొండారెడ్డి మాట్లాడుతూ గత రెండు దశాబ్దాలుగా క్రికెట్ టోర్నమెంట్లు నిర్వహిస్తుండగా ఎందరో యువత ఈ పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను చాటుతున్నారన్నారు. నేస్తం ట్రస్టు తరపున పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నామని, సంక్రాంతి పండుగ నేపథ్యంలో యువతను ఉత్తేజపరిచేందుకు ఈ టోర్నమెంట్ ను నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు బత్తుల రామ కొండారెడ్డి, కైపు మహేశ్వరరెడ్డి, కైపు ఆదినారాయణరెడ్డి, కామిరెడ్డి వెంకటరామిరెడ్డి, డి. బాలనారాయణరెడ్డి, టోర్నీ నిర్వాహకులు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

# సిపిఎం పార్టీ సంగారెడ్డి మహాసభ గోడ పత్రిక ఆవిష్కరణ

**ఈనెల 25 నుంచి 28 వరకు సంగారెడ్డిలో జరుగనున్న సిపిఎం రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయండి**

**సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు కొండమడుగు నర్సింహ్మా**

భూదాన్ పోచంపల్లి, జనవరి 15(జనం సాక్షి): ఈనెల 25 నుంచి 28 వరకు సంగారెడ్డి పట్టణంలో జరుగనున్న సిపిఎం రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా పిలుపునిచ్చారు. బుధవారం నాడు భూదాన్ పోచంపల్లి పట్టణంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో సిపిఎం మండల, పట్టణ కమిటీల ఆధ్వర్యంలో ఈ నెల 25 నుంచి 28 వరకు నిర్వహిస్తున్న సిపిఎం రాష్ట్ర మహాసభలు, 25వ తేదీన నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం నర్సింహ పాల్గొని మాట్లాడుతూ ఉద్యమాల దిక్సూచి, పోరాటాల సారధి, కష్టజీవుల గొంతుక సిపిఎం పార్టీ రాష్ట్ర మహాసభలు సంగారెడ్డి పట్టణంలో నిర్వహిస్తున్నామని తెలియజేశారు. రాష్ట్రంలో ఎక్కడైనా ప్రజలు సమస్యల్లో కొట్టుమిట్టాడుతున్నా అక్కడ ఆ ప్రజల పక్షాన నికరంగా పోరాడే పోరుకెరటం సిపిఎం పార్టీ నేనని అన్నారు. తెలంగాణ ఏర్పడి దశాబ్ద కాలం గడిచిన ప్రజల సమస్యలు మాత్రం తీరడం లేదని ఉద్యోగాల కోసం యువత, గిట్టుబాటు ధరకోసం రైతులు, కనీస కూలి కోసం వ్యవసాయ కూలీలు, అనేక




సమస్యలతో సంఘటిత ఆ సంఘటిత కార్మికులు, ఆదరణ లేక వృత్తిదారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారిని నమ్మించిన గత పాలకులు, నేటి పాలకులు వారి సమస్యలను పరిష్కారంలో మాత్రం చిత్తశుద్ధితో పనిచేయడంలేదని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా భూమి, ఇండ్లు, ఇండ్ల స్థలాలు, సాగు, తాగునీరు, ఉపాధి, విద్యా, వైద్యము లాంటి సమస్యలతో సతమతమవుతున్నారని ఆ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర మహాసభలలో చర్చించి ప్రజా ఉద్యమాల రూపొందించి ప్రజల పక్షాన నికరంగా నిలబడి పోరాడెందుకు సిద్ధమవుతున్నామని నర్సింహ తెలియజేశారు. మహాసభల సందర్భంగా నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభకు ప్రజలంతా పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఈ బహిరంగ సభకు ముఖ్య అతిధులుగా సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు కామ్రేడ్ బృందాకరత్, కామ్రేడ్ బి.వి. రాఘవులు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ తమ్మినేని వీరభద్రం తదితర కేంద్ర, రాష్ట్ర నాయకత్వం పాల్గొంటున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు, సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు మంచాల మధు, పట్టణ కమిటీ సభ్యులు వద్దేపల్లి యాదగిరి, బుగ్గ లక్ష్మయ్య, పోన్నమోని కృష్ణ, సిపిఎం నాయకులు రామసాని అనిల్ రెడ్డి, ఉప్పునూతల యాదగిరి, ఎస్.కే. అలీ, ముషం శివ, సీతా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణకు ప్రధాని మోదీ సంక్రాతి కానుక..

తుంగతుర్తి జనవరి 15 (జనం సాక్షి) కత్తుల నరేష్... బిజెపి జిల్లా కౌన్సిల్ నెంబర్.. తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం పసుపు బోర్డు ఏర్పాటు చేయడం పట్ల సూర్యాపేట బిజెపి డిస్ట్రిక్ట్ కౌన్సిల్ నెంబర్ కత్తుల నరేష్ హర్షం వ్యక్తం చేశారు. బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లోని నిజామాబాద్ లో కేంద్ర ప్రభుత్వం పసుపు బోర్డు ఏర్పాటు చేస్తుండటం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇది తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ప్రధాని నరేంద్ర మోదీ అందించిన సంక్రాంతి కానుక అని తెలిపారు.రేపటి నుండి పసుపు బోర్డు నిజామాబాద్ కేంద్రం గా కార్యకలాపాలు ప్రారంభించనుందని,ప్రధాని మోదీ ఇచ్చిన హామీ నిలబెట్టుకుంటూ దీన్ని ఏర్పాటు చేస్తున్నారని,ఎంపీ ధర్మపురి అరవింద్ పసుపు ఏర్పాటు కు ఎంతో కృషి చేసారని ఆయన అన్నారు.



# వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ గా కొత్తా లక్ష్మణ్

నేరేడుచర్ల జనవరి15 ( జనంసాక్షి ) వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ గా నేరేడుచర్ల పట్టణానికి చెందిన ఆర్యవైశ్య ప్రముఖులు కొత్తా లక్ష్మణ్ నియామకమైనారు. ఈ మేరకు వాసవి క్లబ్ జిల్లా గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి బుధవారం నియామక పత్రం అందజేశారు. లక్ష్మణ్ 2023 నేరేడుచర్ల వాసవి క్లబ్ అధ్యక్షులుగా విశేష రీతిలో సేవా కార్యక్రమాలు నిర్వహించి వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్, జిల్లా అవార్డులు అందుకున్నారు. అలాగే 2024లో వాసవి క్లబ్ జోన్ చైర్మన్ గా పనిచేసి జోన్ లోని వాసవి మరియు వనితా క్లబ్ లు విస్తృతస్థాయిలో సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు కృషి చేశారు. సేవా కార్యక్రమాలపై ఆయనకున్న చిత్తశుద్ధిని పరిగణలోకి తీసుకొని 2025 సంవత్సరానికి డిస్ట్రిక్ట్ చైర్మన్ గా నియామకమైనారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ తనపై అపార నమ్మకం ఉంచి డిస్ట్రిక్ట్ గవర్నర్ గా నియమించిన జిల్లా గవర్నర్ రాచకొండ విజయలక్ష్మికి కృతజ్ఞతలు తెలిపారు. లక్ష్మణ్ నియామకం నేరేడుచర్ల వాసవీ మరియు వనితా క్లబ్ , ఆర్యవైశ్య సంఘం సభ్యులు హర్ష వ్యక్తం చేశారు.



# బిజెపి కార్యకర్తలకు ఆదుకునేందుకు పార్టీ అండగా ఉంటుంది..

## సంకినేని వరుణ్ రావు..బిజెపి నాయకులు..

తుంగతుర్తి జనవరి 15 (జనం సాక్షి) : పార్టీ కార్యకర్తలకు ఆదుకునేందుకు బిజెపి పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని బిజెపి జిల్లా నాయకులు సంకినేని వరుణ్ రావు అన్నారు. బుధవారం మండల పరిధిలోని వెంపటి గ్రామంలో భారతీయ జనతా పార్టీ మండల కోశాధికారి ఇటీవల అనారోగ్యానికి గురి మరణించిన బోనగిరి లక్ష్మీనారాయణ దశదినకర్మకు హాజరయ్యారు ఈ మేరకు ఆయన చిత్రపటానికి పూలమాల నివాళు లర్పించి వారి కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆ గ్రామ బిజెపి నాయకులు పాల్గొన్నారు.





# క్రీడలతో స్నేహాలు పెంపొందుతాయి..

## ఐద్వా జిల్లా కార్యదర్శి బండి పద్మ..

ఖమ్మం రూరల్, జనవరి 15:(జనం సాక్షి )
క్రీడలతో స్నేహాలు పెంపొందుతాయని ఐద్వా జిల్లా కార్యదర్శి బండి పద్మ అన్నారు.మండలంలోని తెల్దారుపల్లి,కామంచికల్,మద్దులపల్లి గ్రామాలలో డివైఎఫ్ఐ,ఐద్వా కమిటీల ఆధ్వర్యంలో కబడ్డీ,షటిల్, ముగ్గుల పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలలో ఐద్వా జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు మెరుగు రమణ,బండి పద్మ,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మెరుగు సత్యనారాయణ మాట్లాడారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు క్రీడాలంటే చులకన భావం ఉన్నదని విమర్శించారు.బిజెపి అధికారం చేపట్టిన గత 11 ఏళ్లలో కేంద్ర క్రీడశాఖ మంత్రి బ్రిజ్ భూషణ్ పటేల్ పై అనేక ఆరోపణలు వచ్చిన ప్రధానమంత్రి స్పందించలేదని విమర్శించారు. రెజ్లింగ్ క్రీడాకారులను లైంగికంగా వేధించడమే కాకుండా,అనేక అవమానాలకు గురి చేశారని,ఆడపిల్లలను క్రీడ,సినీ,రాజకీయ రంగాల్లోకి రాకుండా అడ్డుకునేందుకు మతతత్వ శక్తులు అనేక రకాలుగా ప్రయత్నం చేస్తున్నాయన్నారు.మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉంటున్నారని కళలు,సాంస్కృతిక రంగాల్లో కూడా మహిళలకు పెద్దపీట వేయాలని ప్రభుత్వాలను కోరారు.ఈ సందర్భంగా ఆటల పోటీలలో గెలుపొందిన విజేతలకు నగదు,జ్ఞాపికలను అందజేశారు.ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు మడిపల్లి వెంకన్న,దోనోజు లక్ష్మయ్య,పెంట్యాల నాగేశ్వరరావు, డివైఎఫ్ఐ ఖమ్మం రూరల్ మండల అధ్యక్షుడు జక్కంపూడి కృష్ణ,బోడపట్ల రాజేందర్,షేక్ సైదా,యర్రా నాగరాజు, అవిరేణి బాబీ,మల్లెబోయిన సందేశ్,రాజశేఖర్,సూర్య ప్రకాష్,ఆంధ్ర బ్యాంక్ సొసైటీ వైస్ చైర్మన్ తమ్మినేని విజయలక్ష్మి,ఐద్వా నాయకురాలు తమ్మినేని కమలమ్మ,పెండ్యాల సుమతీ,వీరమ్మ, టేకుమట్ల సీతమ్మ, సావిత్రి, స్వర్ణ,లక్ష్మి,ఉష,రాజేశ్వరి,ఉమ, వాణి, సీపీఎం నాయకులు అనంతనేని వీరయ్య,చెరుకూరి రామకృష్ణ, వెంకట నరసయ్య,హనుమంతు శేషగిరి, యం.ఉదయ్, టీ.గంగాధర్,నాగయ్య,బాబు,నగేష్,పట్టాభి,శ్రీను,పాపయ్య,పలు పార్టీల నాయకులు బొప్పి ప్రభాకర్, గాంధీ,మోహన్ రావు పులి నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి సందర్భంగా అజ్మాపురంలో ముగ్గుల పోటీలు

పి.ఏ.పల్లి,జనవరి 15 (జనంసాక్షి)
పి.ఏ.పల్లి మండలం అజ్మాపురం గ్రామ పంచాయితీలో సంక్రాంతి పండుగ సందర్భంగా తెలుగుదేశం పార్టీ దేవరకొండ నియోజకవర్గం ఇంచార్జ్ వస్కుల కృష్ణయ్య అమ్మ,నాన్న వస్కుల రాజయ్య - పెద్ద వెంకమ్మ దంపతుల జ్ఞాపకార్ధంగా అజ్మాపురం గ్రామపంచాయితీ ఆవరణలో ముగ్గుల పోటీలు నిర్వహించారు.ఈ ముగ్గుల పోటీలో ప్రథమ బహుమతిగా వెన్నెల జటావత్,ద్వితీయ బహుమతి నందిని, తృతీయ బహుమతి ధనలక్ష్మి లకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా న్యాయవాది,మాజీ దేవరకొండ బార్ అసోసియేషన్ అధ్యక్షులు సన్నాయిల ఉమా మహేశ్వర్ హాజంయ్యారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గాసిరాం, అడ్వకేట్ వస్కూల సంపత్ కుమార్,వస్కుల రవీందర్,డైరెక్టర్ రామకృష్ణ,మాజీ ఎంపిటీసీ సంధ్యశ్రీనివాస్, కౌన్సిలర్ శ్రీధర్,సురేష్, వస్కూల రాజేష్, తుల సమ్మ, మల్లమ్మ,కొండల్, వెంకటయ్య నాయుడు, కిరణ్ ,అనిల్, పెరికేటీ శ్రీనివాస్, కిషన్ కుమార్,అజయ్,జుడీషియల్ డిపార్ట్మెంట్ ప్రశాంతి, అనుషా,గీత,హైమవతి తదితరులు పాల్గొన్నారు.





# నేడు కల్లు మెమోరియల్ క్రికెట్ ఫైనల్ మ్యాచ్

## ఫైనల్ కి చేరిన టేకులపల్లి టైగర్స్,న్యూ స్టార్ 11 టీమ్స్

టేకులపల్లి,జనవరి 15( జనం సాక్షి):
మండల కేంద్రం లో సంక్రాంతి పండుగ సందర్భంగా కల్లు మెమోరియల్ కప్ 2025 కొత్తతండా పంచాయతీ లోని న్యూ స్టార్ 11యూత్ నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్లో బుధవారం సెమీ ఫైనల్లో మ్యాచ్ వెంకట్యతండా, టేకులపల్లి టైగర్స జట్ల మధ్య మ్యాచ్ ఉత్కంఠగా జరిగిన మ్యాచ్లో టేకులపల్లి టైగర్స్ విజేతలుగా నిలిచారు. ఈ మ్యాచ్లో బౌలింగ్ లోను, బ్యాటింగ్ లోను ఉత్తమమైన ప్రతిభ కనబరిచిన టైసన్ కు పివైఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల భానుచందర్ మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు అందజేశారు.నేడు అనగా ఈ నెల 16వ తేదీన జరిగేటువంటి ఫైనల్ లో టేకులపల్లి టైగర్స్, న్యూ స్టార్ 11 టీమ్ల మధ్య ఫైనల్ మ్యాచ్ తో ఈ టోర్న మెంట్ ముగుస్తుంది. ఈ మ్యాచ్లో విజేతలకు మొదటి బహుమతి 25,000 రూపాయలు, రన్నర్ కు రెండవ బహుమతి 15,000 రూపాయలను స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య, జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్, టేకులపల్లి ఎస్సై పోగుల సురేష్ చేతుల మీదుగా ఇవ్వడం జరుగుతుందని కళ్ళు మెమోరియల్ మేనేజ్మెంట్ కుమార్, వెంకటేష్, హనుమంతు, వంశీ, రాజా తెలిపారు.

# మండల అధికారులతో సమావేశం నిర్వహించిన జిల్లా పరిషత్ అధికారి.





మణుగూరు,జనవరి 15 (జనంసాక్షి):
మండల పరిషత్ అధికారులతో జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి బీ.నాగలక్ష్మి మణుగూరు మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయబోయే “ రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇళ్లు “ పథకాల లబ్ధిదారుల క్షేత్ర సాయి పరిశీలన జాబితా తయారీ పై అధికారులతో చర్చించారు. నేటి నుంచి అనగా 16.01.2025 నుంచి 20.01.3025 వరకు వెరిఫికేషన్ 20.01.2025 నుంచి 24.01.2025 వరకు జాబితా పై గ్రామసభలు నిర్వహించి వీటన్నింటికి భూ భారతి రెవెన్యూ డేటా, ఇంటింటి సర్వే నాటి డేటా, ఉపాధి హామీ కార్డుల డేటా ఆధారంగా వెరిఫికేషన్ చేసి ఈ నెల 26 న లబ్ధిదారులకు పత్రాలు జారీ చేయనున్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సత్యప్రసాద్, తహసిల్దార్ రాఘవరెడ్డి ,ఎంపీడీవో శ్రీనివాస రావు ఎంపీ ఓ వెంకటేశ్వర్లు, మున్సిపాలిటీ అధికారులు, ఈ జి ఎస్ సిబ్బంది, ఐ కే పీ సిబ్బంది, పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.







# సంక్రాతి పండగ సందర్బంగా పోలారంలో క్రీడలు

ఇల్లందు జనవరి 14 జనంసాక్షి:
పోలారం గ్రామం లో జరుగుతున్న క్రీడాల సందర్భంగా క్రీడాకారులని పరిచయం చేసుకుంటున్న PYL రాష్ట్ర నాయకుడు మోతిలాల్, cpi(ml) న్యూడెమోక్రసీ ఇల్లందు మండల కార్యదర్శి పొడుగు నరసింహావు, బోయి తండా సర్పంచ్ బానోత్ సంతు , వీరన్న, కల్తీ సీతారాములు క్రీడాకారుల ను పరిచయం చేసుకొని ప్రారంభించినారు.

# ఆరు గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం ప్రభుత్వం

## సిపిఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ




టేకులపల్లి,జనవరి 15(జనం సాక్షి):
ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీలను అమలు చేయడంలో విఫలం చెందిందని సిపిఐ(ఎంఎల్)న్యూ డెమోక్రసీ టేకులపల్లి మండల కార్యదర్శి కల్తీ వెంకటేశ్వర్లు విమర్శించారు. రైతు రుణమాఫీ చేయడంలో అనేక కొర్రీలు పెడుతుందని, రైతు భరోసా 15 వేలు రూపాయలను ప్రకటించి 12 వేల రూపాయలను ఇస్తామని కాలాన్ని సాగదీస్తూ, ఒక విడత ఎగనామం పెట్టిందని, మహిళలకు 2500 ఇస్తామని వితంతువులు, వృద్ధులకు 4వేల రూపాయలు పింఛను ఇస్తామని, వికలాంగులకు 6 వేల రూపాయలను ఇస్తామని ఎన్నికల హామీలను ఇచ్చి గద్దెనెక్కిన తర్వాత, ఏ ఒక్క హామీని సక్రమంగా అమలు చేయకుండా కాలయాపన చేస్తు ప్రజలను మోసపూరితంగా మభ్యపెడుతున్నారని అన్నారు.

# బారుగూడెం ఉర్సు ఉత్సవాలను విజయవంతం చేయండి

## విలేకరుల సమావేశంలో నిర్వాహకులు పిలుపు



ఖమ్మం రూరల్, జనవరి 15:(జనంసాక్షి )
ఖమ్మం రూరల్ బారుగూడెం పంచాయతీపరిధిలోని దర్గాహ్ (ఆరెంపుల) లో నేడు, రేపు నిర్వహించనున్న ఉర్సు ఉత్సవాలను భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యి విజయవంతం చేయాలని, నిర్వాహకులు పిలుపునిచ్చారు. బుధవారం ఖమ్మంరూరల్ మండలం దర్గా ప్రాంగణంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నేడు 16వ తేదీ గురువారం రాత్రి 8గంటలకు. ఆరెంపుల గ్రామంలోని ముతపల్లి ఇంటి నుండి గంధం కార్యక్రమం బైలుదేరుతుందన్నారు. రేపు 17 శుక్రవారం రాత్రి 9 గంటలకు ఆరెంపుల లోని ముతవెల్లి(ఉత్తరాధికారి) ఇంటి నుండి ఖందిల్ బైలుదేరి ఆరెంపుల, బారుగూడెం గ్రామంలో ఊరేగింపు చేసుకొని 15వ తేదీ శనివారం ఉదయం 5గంటలకు దర్గాహ్ చేరి స్వామివారికి సమర్పించడం జరుగుతుందన్నారు. ఉర్సు ఉత్సవాలలో భాగంగా ఖమ్మం బస్టాండ్.. నుండి ఆర్టీసీ మేనేజర్ సహకారంతో బస్సు సౌకర్యం కూడా ఉందన్నారు. అలాగే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యార్థలను పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముత్రవలీలు, ఎండీ నసిర్, షేక్ దావుద్ , ఎండీ అర్ఫత్, ఎండీ అబ్బాస్, ఎస్కే ఖాజా, బారుగూడెం మాజీ సర్పంచ్ పల్లెర్ల పాండయ్య, దర్గాహ్ భక్తుడు దాస వీర మౌళి, ఇరు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం

చిట్యాల జనవరి 15(జనం సాక్షి)

చిట్యాల మండలం బొంగుని చెరువు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం గ్రామ శాఖ అధ్యక్షుడు కందటి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ ఏం సి చైర్మన్ కాటం వెంకన్న పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం చేస్తున్నటువంటి పథకాలను ప్రజలకు వివరిస్తూ రాబోయే స్థానిక ఎన్నికలలో మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలు కైవసం చేసుకోవాలని దిశా నిర్దేశం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏనుగు రఘుమారెడ్డి,సురుకంటి సత్తిరెడ్డి, సామిడి మోహన్ రెడ్డి,సామిడి సాయి కృష్ణారెడ్డి,కందటి నరసింహారెడ్డి,తీగల శ్రీధర్ రెడ్డి, సులువురు కృష్ణారెడ్డి,కట్టా ఆశయ, యనమల అంజయ్య,కోలను బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దురాజ్ పల్లి పెద్దగట్టు జాతరను ఘనంగా నిర్వహించాలి



సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి): దురాజ్ పల్లి పెద్దగట్టు లింగమంతుల స్వామి వారి జాతరను ఘనంగా నిర్వహించేందుకు నిద్రాహారాలు మాని నూతన కమిటీ పని చేయాలని టిపిసిసి సభ్యులు,పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి అన్నారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని వైట్ హౌస్ లో దురాజ్ పల్లి పెద్దగట్టు లింగమంతుల స్వామి దేవస్థానంకు నూతన కమిటీ ఎన్నికైన సందర్భంగా ఆయనను కలిసి ఘనంగా సన్మానించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణలోనే రెండో అతిపెద్ద దురాజ్ పల్లి పెద్దగట్టు లింగమంతుల స్వామి వారి జాతర ఫిబ్రవరి 16న ప్రారంభమై 20 వరకు జాతర జరగనుందని తెలిపారు.ఈ ఆలయ ట్రస్ట్ బోర్డు కమిటీని మాజీ మంత్రి ,సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్ని విధాలుగా అలోచించి పెద్ద గట్టు లింగమంతుల స్వామి దేవాలయం కమిటీ చైర్మన్ గా పోలేబోయిన నర్సయ్య యాదవ్, కమిటీ సభ్యులుగా కుర్ర సైదులు, వీరబోయిన సైదులు, సిరిపంగి సైదమ్మ, మెంతబోయిన లింగస్వామి, మెంతబోయిన చిన్న మల్లయ్య, పోలేబొయిన నరేష్ పిల్లే లను నియమించడం జరిగిందన్నారు.ఈ కమిటీ జాతర ప్రశాంతంగా జరిగేలా, జాతర విజయవంతం చేయడానికి కృషి చేయాలని అన్నారు.ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి వచ్చే ఈ జాతరలో లింగమంతుల స్వామి వారిని దర్శించుకోవడం కొరకు లక్షలాదిమంది భక్తులు వస్తారని, వారికీ అన్ని రకాల ఏర్పాట్లను ఈ కమిటీ చేయాలనే తపనతోనే మాజీ మంత్రి ఆర్డీఆర్ ఈ కమిటీని నియమించారని అన్నారు.గత జాతరకు ఐదు కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసినట్టు సమాచారం ఉందని ఆ విషయాన్ని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రాంరెడ్డి దామోదర్ రెడ్డి, రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి నాయకత్వంలో వారిని కలిసి ఈ జాతర కు ఎక్కువ నిధులు తీసుకోచ్చే విధంగా కృషి చేస్తామని తెలిపారు.అనంతరం నూతన కమిటీని ఘనంగా సన్మానించారు.



## ఘనంగా ముగ్గుల పోటీలు

హుజూర్ నగర్, జనవరి 15 (జనంసాక్షి):

పట్టణంలోని రెండో వార్డు మల్లన్న నగర్ లో పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు, రెండో వార్డ్ ఇంచార్జ్ కోడి ఉపేందర్ యాదవ్, జ్యోతి దంపతుల ఆధ్వర్యంలో ఘనంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ దక్షిణ మధ్య రైల్వే నెంబర్ యరగాని నాగన్న గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జునరావు, ఎస్సై ముత్తయ్య లు హాజరై సంక్రాంతి పండుగ విశిష్టాన్ని ప్రజలకు తెలియజేసి ముగ్గుల పోటీల్లో విజేతలైన పదిమందికి పట్టు చీరలు అందజేశారు. కోడిమల్లయ్య పేరు మీద దాతగా మొదటి పదిమంది విజేతలకు పట్టు చీరలు ముగ్గుల పోటీలకు హాజరైన ప్రతి ఒక్కరికి కన్సిలేషన్ బహుమతులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు జక్కుల మల్లయ్య, వార్డ్ కౌన్సిలర్ జక్కుల శంబయ్య, రెండో వార్డ్ యూత్ సభ్యులు కొత్తూరి కాంతి కుమార్, గొల్లగోపు గురుమూర్తి, పిల్లి రవి, కంప గోపి, జక్కుల జయరాం, కోడి మణికంఠ, విజయ్, ఉత్తమ్ సార్ సోషల్ మీడియా టీం, తదితరులు పాల్గొన్నారు.

## యువత గ్రామీణ క్రీడలలో రాణించాలి



కనగల్లు. జనవరి 15 (జనం సాక్షి)

గ్రామీణ ప్రాంతాలలో నిర్వహించే ప్రతి క్రీడా పోటీలను యువత ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను కనబరచాలని రావుల వెంకటేశం అన్నారు. మండలంలోని రేగట్టె గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీలను ఎనిమిది టీములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రావుల వెంకటేశం మాట్లాడుతూ యువత క్రీడలలో రాణించినప్పుడే జిల్లా రాష్ట్రస్థాయిలో నిర్వహించే క్రీడలలో పాల్గొనడం సులభతరం అవుతుందని గుర్తు చేశారు. క్రీడా పోటీలలో పాల్గొనడం ద్వారా స్నేహ సంబంధాలు పెరగడంతో పటు శారీరక మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని పేర్కొన్నారు. క్రీడా పోటీలలో మొదటి స్థానంలో నిలిచిన రేగట్టె టెంపుల్ టీం జట్టుకు రావుల వెంకటేశం 5116 రూపాయలను బహుమతిగా అందజేశారు రెండవ స్థానములో నిలిచిన సింహాద్రి టీం జట్టుకు కారింగ్ సతీష్ 3116 రూపాయలను బహుమతిగా అందజేశారు మిగతా జట్టులకు ప్రోత్సాహకాలను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో క్రీడా నిర్వాహకులు చింతకింది స్వామి కుమార్ కారింగ్ వెంకట్ కిరణ్ కుమార్ సాయి తేజ ముత్తయ్య వేలాద్రి అంజయ్య స్వామి కర్నాటి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.





## 10 వేలు ఆర్థిక సహాయం అందజేసిన బీఆర్ఎస్ నాయకులు గండూరి కృపాకర్

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):

పేద ముస్లిం కుటుంబానికి వివాహ ఖర్చుల కోసం 10వేల రూపాయల ఆర్థిక సహాయంను బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గండూరి కృపాకర్ అందజేశారు.జిల్లా కేంద్రంలోని 45వ వార్డు విద్యా నగర్ లో నివాసం ఉంటున్న పేద ముస్లిం కుటుంబం ఫయినుద్దిన్ రేష్మల కుమార్తె సీమ వివాహం ఈ నెల 23న జరగనుంది.వివాహ ఖర్చులకు సహాయం చేయాల్సిందిగా వారి కుటుంబ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గండూరి కృపాకర్ ను సంప్రదించారు.బుధవారం సీమ కుటుంబ సభ్యులకు 10 వేల రూపాయల నగదును గండూరి కృపాకర్ అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదింటి ముస్లిం కుటుంబ వివాహ ఖర్చులకు తన వంతు సహాయం చేస్తున్నట్టు చెప్పారు.మాజీ మంత్రి , సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి పేదింటి ముస్లిం కుటుంబంలో వివాహం జరిగితే షాదీ ముబారక్ పథకం ద్వారా లక్ష రూపాయలను ప్రభుత్వం నుండి అనేక కుటుంబాలకు అందించారని తెలిపారు.వార్డుకు చెందిన పలువురు గండూరి కృపాకర్ కి అభినందనలు తెలిపారు.

## క్రీడలు ఐకమత్యాన్ని చాటుతాయి

**బహుమతుల ప్రధానోత్సవం లో ప్రముఖ వైద్యులు రామ్మూర్తి ..**

ఆత్మకూర్ ఎస్.

గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలు అనేది ప్రజలు ఐకమత్యాన్ని సోదర భావాన్ని పెంపొందిస్తాయని ప్రముఖ వైద్యులు డాక్టర్ రామ్మూర్తి అన్నారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని గట్టికల్ గ్రామంలో నిర్వహించిన క్రీడల్లో గెలుపొందిన విజేతలకు మంగళ వారం బహుమతులు అందజేసి ఆయన మాట్లాడారు. ప్రతి విద్యార్థి లోను ఏదో రకమైన కళలు, క్రీడలు దాగి ఉంటాయని వాటిని తీయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ దారాసింగ్, ఏఎస్ఐ దస్తగిరి, కాంగ్రెస్ అధ్యక్షులు కోన అయోధ్య రాములు, టిఆర్ఎస్ నాయకులు గుండు లింగయ్య, బిజెపి అధ్యక్షులు బయ్య లింగయ్య యాదవ్, సామ వెంకట్ రెడ్డి, కాదే భిక్షం కోటేష్, భూపతి రాములు, జ్యోతి కర్ణాకర్, నిమ్మల వెంకన్న, గుండు వెంకన్న, సర్దార్ యూత్ సభ్యులు క్రీడాకారులు పాల్గొన్నారు.

**ఆత్మకూర్ లో క్రికెట్ క్రీడలు**

సంక్రాంతి పర్వదిన సందర్భంగా మండల కేంద్రంలో నిర్వహించిన గ్రామస్థాయి క్రికెట్ పోటీలలో గణేష్ యూత్ ప్రథమ బహుమతి గెలుచుకుంది. గత మూడు రోజుల నుంచి నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలలో గెలుపొందిన వారికి నగదు బహుమతి అందించారు. మండల కేంద్రానికి చెందిన గణేష్ యూత్ ప్రథమ బహుమతి గెలుచుకోగా అంబేద్కర్ యూత్ ద్వితీయ బహుమతి గెలుచుకుంది ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ యువత చదువుతోపాటు ఆటల్లో రాణించాలని క్రీడలు ఐకమత్యానికి నిదర్శనమని అన్నారు ఈ కార్యక్రమంలో గునిగంటి సతీష్, బట్టుపల్లి శరత్చంద్ర, సోమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, సతీష్, దాసరి పరమేష్ తదితరులు ఉన్నారు.

## చిరుమర్తిలో కబడ్డీ పోటీలు

**ప్రారంభించిన గడ్డం వేణుగోపాల్ రెడ్డి**



మాడ్గులపల్లి, జనవరి 15(జనంసాక్షి): మండలంలోనిచిరుమర్తిగ్రామంలో కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు ప్రసాద్ ఆధ్వర్యంలో సంక్రాంతి పర్వదినం సందర్భంగా నిర్వహిస్తున్న కబడ్డీ పోటీలను బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం వేణుగోపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగ సందర్భంగా గ్రామాల్లో నిర్వహించే క్రీడా పోటీలతో యువకుల మధ్య స్నేహభావం పెంపొందడమే కాకుండా శారీరక దేహదారుఢ్యాన్ని పెంపొందిస్తుందన్నారు. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో క్రీడల్లో పాల్గొని గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాములపాడు తాజా మాజీ ఎంపీటీసీ యాతం కళింగరెడ్డి చిరుమర్తి గ్రామపంచాయతీ తాజా మాజీ సర్పంచ్ నాంపల్లి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



# సమాజాన్ని చైతన్యపరిచేది పాటలే..

**◆యూట్యూబ్ ద్వారా అనేకమంది తమ ప్రతిభను కనబరుస్తున్నారు.. ◆యువ సింగర్ ఇంద్ర కుమార్ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలి.. ◆ పాటల సిడి ఆవిష్కరణలో సూర్యాపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు ◆ సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్**

కోదాడ,జనంసాక్షి:
సమాజాన్ని చైతన్యం పరచడంలో పాటల ద్రోహదపడతాయని,అనేకమంది యువత యూట్యూబ్ ద్వారా తమ ప్రతిభను కనబరిచారని సూర్యాపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు,జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్ అన్నారు.యూట్యూబ్ పాటల గాయకుడు రచయిత కొమరబండ గ్రామానికి చెందిన దేవపంగు ఇంద్ర కుమార్ స్వయంగా రచించి పాడిన శ్రీ లింగమంతుల స్వామి గొల్ల గట్టు జాతర పాటల సిడిని బుధవారం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయం ఆవరణలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఇంద్రకుమార్ గత కొంతకాలంగా అనేక పాటలను పాడుతూ ప్రజల మన్ననలు పొందుతున్నారని తెలిపారు.ఎప్పుడు ఎవరో అవకాశం ఇస్తారని ఎదురు చూసుకోకుండా సోషల్ మీడియాని వేదికగా చేసుకొని తన ప్రతిభను కనబరిచి అనేకమంది యువతకు స్ఫూర్తిగా నిలిచారని నేటి యువత ఇంద్ర కూమార్ ఆదర్శంగా తీసుకోవాలని కోరారు.వారు పాడిన లింగమంతుల స్వామి గొల్ల గట్టు జాతర పాటలు ప్రజల ఆదరణ పొందాలని ఈ



సందర్భంగా వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ అధ్యక్షులు పడిశాల రఘు,గూగులోతు సురేష్,పుట్టా వెంకటేష్,నేలమర్రి శ్రీకాంత్,సాయి,కృపారావు,గణేష్,గోపి,తదితరులు పాల్గొన్నారు.



## క్లస్టర్ వారిగా నిర్వహించే గ్రామ సభలను విజయవంతం చేయాలి

కనగల్లు. జనవరి 15 (జనం సాక్షి) రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయబోతున్న రైతు భరోసా పథకం కింద వ్యవసాయ యోగ్యమైన పంట పొలాలకు పెట్టుబడి సహాయం అందజేయుటకు అర్హులైన రైతులను గుర్తించడానికి నేటి నుంచి ఈనెల 20 వరకు వ్యవసాయ శాఖ మరియు రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే క్లస్టర్ వారి గ్రామసభలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు కోరారు. బుధవారం కనగల్లు వ్యవసాయ శాఖ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నేడు బోయన్ పల్లి బొమ్మపల్లి పర్వతగిరి దొ రపల్లి చెట్ల చెన్నారం17 న బుడుమర్లపల్లి చర్లగౌరారం హైదరాపురం తురకపల్లి జంగమయ్య గూడెం మంగనపల్లి 18 న జి ఎడవల్లి ధర్వేశిపురం పగిడిమర్రి కనగల్లు ఇరుగంటిపల్లి 19 న రేగట్టె కనగల్లు చిన్న మాదారం మైలారం 20 న పొనుగోడు శాబ్దుల్లాపురం ఎ గౌరారం కనగల్లు శేరిలింగోటం గ్రామాలలో గ్రామసభలు ఉంటాయని ఈ గ్రామాలకు ఎందుకు వచ్చే శివారు గ్రామాల రైతులు పాల్గొనాలని తెలిపారు ఈ సమావేశంలో తాసిల్దార్ వ్యవసాయ అధికారి బి అమరేందర్ గౌడ్పద్మ ఎంపీడీవో జయరాం ఎంపీ ఓ సుమలత ఆర్ రైలు సునీత ఎం యాదగిరి ఏ ఈ ఓ లు నరేష్ అభిలాష్ రెడ్డి విజయలక్ష్మి రెవెన్యూ సిబ్బంది ఉన్నారు .

## లబ్ధిదారులఎంపికలోపారదర్శకతను పాటించాలి మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు

మాడ్గులపల్లిజనవరి 15 (జనంసాక్షి):
జిల్లా కలెక్టర్ ఆదేశముల మేరకు బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండల ప్రత్యేకఅధికారిజి.వెంకటేశ్వర్లు అధ్యక్షతన తెలంగాణ ప్రభుత్వం అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారుల ఎంపిక విధివిధానాలపై అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారుల ఎంపికను పూర్తి పారదర్శకంగా చేపట్టి అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ ఎస్.సురేష్ ,మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.తిరుమల స్వామి ,మండలవ్యవసాయ, పంచాయతీ, అధికారులతో పాటుగ్రామపంచాయతీకార్యదర్శులు పాల్గొన్నారు.







## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం..

తుంగతుర్తి జనవరి 15 (జనం సాక్షి)
మండల పరిధిలోని వెంపటి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2003.-2004 విద్యా సంవత్సరం పూర్వ విద్యార్థులు బుధవారం పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు తీపి గుర్తులు మధుర జ్ఞాపకాలు.. తమ చిన్ననాటి స్మృతులకు వేదికగా మారింది 20 సంవత్సరాల క్రితం అదే పాఠశాలలో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆనందోత్సవాల మధ్య ఘనంగా నిర్వహించారు. 2003-04 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థిని విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనానికి హాజరయ్యారు. బతుకు పోరాటంలో కొంతమంది ప్రభుత్వ ఉద్యోగస్తులయితే మరి కొంతమంది వివిధ రంగాలలో స్థిరపడగా పేద ధనిక భేదం లేకుండా 20 సంవత్సరాల వెనకకు వెళ్లి చిన్నవారిగా మారి తమ వయస్సు,హోదాలను మరిచి బాల్య స్మృతులను నెంబర్ వేసుకుంటూ ఆడి పాఠశాలలో వారు చదువుకున్న తరగతి గదులను, క్రీడా ప్రాంగణమును, చిలిపి చేష్టలను, గురువుల దండనలు, వారి ఆప్యాయతను గుర్తుచేసుకొని ఉత్సాహంగా గడిపారు. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను పూర్వ విద్యార్థులు మేళ, తాళాలు, చప్పుళ్లతో, పూలు చల్లుతూ సాంప్రదాయ పద్ధతిలో సభా స్థలానికి ఆహ్వానించారు. అనంతరం వారిని సన్మానించి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ..ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం ఆనందంగా ఉందని తెలిపారు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ.. వివిధ రంగాలలో ఈరోజు నిలధోక్కోవడానికి అప్పుడు ఉపాధ్యాయులు అందించిన చదువు, క్రమశిక్షణ నే అని కొనియాడారు. అందరి కష్ట సుఖాలు తెలుసుకుని తమ బ్యాచ్ లో నిరుపేదరాలైన కథ రోజు నిర్మలకు పూర్వ విద్యార్థులు అందరు కలిసి రూ.40 వేలు, పద్మావతి ఉపాధ్యాయురాలు రూ 10 వేల ఆర్థిక సహాయం అందించి ఆమెకు మనోధైర్యాన్ని ఇచ్చి స్నేహానికి అర్థం చాటి చెప్పి వీడ్కోలు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు పద్మావతి. మాధవరావు. చిలుక శ్రీనివాస్ తుమ్మ బాబు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం మల్లన్న ఆలయానికి పెరిగిన భక్తులు రద్దీ



గుర్రంపోడు మండలం జనవరి: 15 (జనంసాక్షి)
శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లు ్జను బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి మాజీ సర్పంచ్ పాశం అలివేలమ్మ దంపతులు దర్శించుకోవడం జరిగింది. పాశం గోపాల్ రెడ్డి మాట్లాడుతూ.శ్రీశైలం మల్లన్న ఆలయానికి పెరిగిన భక్తులు రద్దీ నేడు కనుమ పండుగ కావడంతో క్షేత్రంలో భక్తులు రద్దీ పెరిగింది క్షేత్రమంత భక్తి జనంతో సందడి వాతావరణం నెలకొంది భక్తులు వేకువజామున నుండే పాతాళగంగలో పుణ్యస్నానాలు ఆచరించి శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లు దర్శనార్థమై క్యూ లైన్స్ లో దర్శనం కంపార్ట్ మెంట్లలో బారులు తీరారు శ్రీ అమ్మవార్ల దర్శనానికి సుమారు 4 గంటలు సమయం పట్టిందని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి తెలిపారు.

## ఘనంగా మకరవిలక్కు పడిపూజ



సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
జిల్లా కేంద్రంలోని శబరి నగర్ అయ్యప్ప స్వామి దేవాలయంలో మకర విలక్ సందర్భంగా పడి పూజ కార్యక్రమంను అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఆలయ అర్చకులు సతీష్ శర్మ కేరళ తాంత్రి పద్దతిలో తాంత్రిక పూజ నిర్వహించారు.ఉదయం అష్టదశ కళాశాలతో అభిషేకం నిర్వహించారు.సాయంత్రం మకర జ్యోతి దర్శనం కల్పించారు.అనంతరం రాత్రి దేవాలయం పద్దెనిమిది మేట్లకు పూజ చేశారు. అనంతరం అయ్యప్ప స్వామికి మనసాని రామ్మూర్తి దంపతులు అభిషేకం నిర్వహించారు.పదునేత్తంబడి వెలిగించారు.ఈ కార్యక్రమం ఆలయ కమిటీ అధ్యక్షులు బెలిదే శ్రీనివాసులు, కోశాధికారి బచ్చు శ్రీనివాస్, భాస్కరాచారి, సముద్రాల రామకృష్ణ, జేపిటి గురుస్వామి, శ్రీనివాస్ రెడ్డి స్వామి, సంపత్ స్వామి, నాగేశ్వర్ రావు, మధు, విద్యాసాగర్, కేశవులు, గురుస్వాములు సుధాకర్ స్వామి,రంగు ముత్యంరాజు, వీం బ్రహ్మచారి, మాలి లింగారెడ్డి, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు. సూర్యాపేట పట్టణంలోని సిద్ది సుబ్రహ్మణ్యం స్వామి వారి దేవాలయంలో అయ్యప్ప స్వామి వారికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. మకర సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని మకర జ్యోతి వెలిగించారు.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు ఎంపీడి సూర్యకుమారి, గవ్వా ప్రమోద్ రెడ్డి, అనంతుల కిరణ్, రంగు ముత్యంరాజు, మల్లయ్య, వినోద్, బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వాహనం డి వ్యక్తి మృతి

చిట్యాల జనవరి 15(జనం సాక్షి)



హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారిపై ద్విచక్ర వాహనంపై వెళ్తున్న మాసి స్వామి (33) గుర్తుతెలియని వాహనము ఢీకొని మృతి చెందడం జరిగింది. పోలీసుల వివరాల ప్రకారము నార్కట్ పల్లి మండలము బ్రాహ్మణ వెల్లంల గ్రామానికి చెందిన మృతుడు మంగళవారం నాడు సంక్రాంతి పండగ సందర్భంగా నెం %ూ 05 జూ% 9357 గల ద్విచక్ర వాహనంపై బంధువుల ఇంటికి బ్రాహ్మణ వెల్లంల నుండి గుండ్రంపల్లికి వెళ్తుండగా మార్గమధ్యంలో జాతీయ రహదారిపై వెలిమినేడు గ్రామ శివారులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దాటిన తర్వాత గుర్తుతెలియని వాహనము అతివేగంగా అజాగ్రత్తగా నడుపుకుంటూ వచ్చి మృతుని ద్విచక్ర వాహనం వెనుక నుండి ఢీ కొనగా మృతుడు రోడ్డుపై పడి తలకి తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందినాడు అని తెలిపారు. మృతుడి భార్య మాసి అరుణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నకిరేకంటి ధర్మ తెలిపారు.